తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
01 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

# పారాక్వాట్ విక్రయంలో నిబంధనలు పాటించాల్సిందే

✧ దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించాలి
✧ వినియోగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలి
✧ కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 31 (జనంసాక్షి) :** పంటల్లో కలుపు నివారణకు ఉపయోగించే పారాక్వాట్ (గడ్డి మందు)ను విక్రయించే పెస్టిసైడ్ డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ఆధ్వర్యంలో పెస్టిసైడ్ డీలర్లు, టీఎస్ ఎంసీఈసీ సభ్యులు, డీఏపీపీ సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్, డీఏపీపీ సభ్యులు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాకేష్, వ్యవసాయ శాఖ అధికారులతో పారాక్వాట్ మందు దుష్పరిణామాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పారాక్వాట్ పిచికారీ సమయంలోనూ జాగ్రత్తలు తీసుకోకుంటే గాలి ద్వారా రైతుల ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు దెబ్బతిని ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని ఈ మందు మీద పడిన ప్రమాదమేనని అన్నారు. విక్రయించిన డీలర్ వద్ద తప్పనిసరిగా రైతుల వివరాలు ఉండాలని సూచించారు.
రైతుల సంతకం, ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, ఫోన్ నెంబర్ వివరాలు తీసుకోవాలన్నారు. ఈ మందు అమ్మేటప్పుడు రసీదుపై డీలర్ సంతకం, పంటలకే ఉపయోగిస్తానని రైతు సంతకం తీసుకోవాలన్నారు. అందరూ డీలర్లు తమ పరిధి ఏఈఓ, ఏవోల ఫోన్ నెంబర్లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఏఈఓ అనుమతి లేకుండా ప్రమాదకరమైన ఈ మందును రైతుకు అమ్మవద్దని సూచించారు.

**వివరాలు సిద్ధం చేయాలి..**

జిల్లా వ్యాప్తంగా గత సంవత్సర కాలంలో ఈ మందును మండలాల వారీగా ఎంతమంది రైతులు వినియోగించారో వివరాలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మందు తో కలిగే దుష్పరిణామాలపై రైతు వేదిక, రైతు నేస్తం కార్యక్రమాల్లో అన్నదాతలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. శానిటేషన్ పనులకు ఉపయోగించే ఈ మందును విక్రయించేటప్పుడు పట్టణాల్లో కమిషనర్, పంచాయితీల్లో కార్యదర్శి సంతకం తప్పనిసరిగా ఉండాలని డీలర్లను ఆదేశించారు. పారాక్వాట్ ను చాలా చోట్ల నిషేధించారని ఈ మందు పై విదేశాల్లో ఆంక్షలు కూడా విధించారని పేర్కొన్నారు. డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణలో పంటలో కలుపు నివారణకు ఎక్కువగా ఈ గడ్డి మందును వినియోగిస్తున్నారని పేర్కొన్నారు.
ఈ మందు పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకోకుంటే రైతుల ప్రాణాలకే ముప్పని పేర్కొన్నారు. ఈ గడ్డి మందుకు విరుగుడు లేదని ఈ మందును ఇంట్లో స్టోర్ చేస్తే ప్రమాదకరమని చిన్నపిల్లలకు దూరం ఉంచాలని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా దీనిని అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు దీనిని వినియోగించవద్దని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడీఏ లు శ్రీధర్, మహేష్, రాజేందర్, ప్రియదర్శిని, పెస్టిసైడ్ డీలర్ల అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలి

బసంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**యైటింక్లయిన్ కాలనీ (పాలకుర్తి) జూలై 31 (జనంసాక్షి) :** నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సిలో ఉన్న వార్డులు, ల్యాబ్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వల్నరేబుల్ (టీబి వ్యాధి సోకే అవకాశం ఉన్న) జనాభాను గుర్తించి నవంబర్‌లోపు వారి స్క్రీనింగ్, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్.సి.డి సర్వే ద్వారా గుర్తించిన మధుమేహం, బీపి వ్యాధిగ్రస్తులు మందులు సరిగ్గా వాడుతున్నారో లేదో రెగ్యులర్ ఫాలోఅప్ చేయాలన్నారు. ల్యాబ్‌లో పరీక్ష ఫలితాలు సకాలంలో అందించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దపల్లి శాంతినగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం వండే కిచెన్ ఏరియా, తరగతి గదులను పరిశీలించారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలకు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ సరళి, డాక్టర్ లక్ష్మీ భవానీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**నిజామాబాద్,, జులై 31 (జనంసాక్షి)**
నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు అమృత్ 2.0 పథకం కింద ఖానాపూర్, కాలూర్ లలో నిర్మిస్తున్న ఈ.ఎల్.ఎస్.ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. మైల్ స్టోన్ ప్రకారం నిర్ణీత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనుల ప్రగతి గురించి అధికారులను, కాంట్రాక్ట్ సంస్థ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మిగతా 7లో

## బిఆర్ఎస్‌కు సుప్రీం కోర్టు చెంపపెట్టు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ముస్తాబాద్ జులై 31 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలో వరలక్ష్మి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్రెడ్డి ఈసందర్భంగామాట్లాడారు గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు సంతలో పశువులను కొన్నట్లు ఇతర పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను తీసుకొని సీఎల్పీ నే విలీనం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు ఆనాడు మీరు ఏం మాట్లాడారు మీ విధానాలు నచ్చక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించే తత్వం చూసి రైసింగ్ నెంబర్ వన్ తెలంగాణ అనే గొప్ప సంకల్పాన్ని తీసుకొని ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వము ఆలోచనలు నచ్చి ఎమ్మెల్యేలు పార్టీలో చేరితే తప్పా మేము ఆనాడే చెప్పాము ఈ అంశం స్పీకర్ పరిధిలో ఉంటుంది అని కానీ అవి ఏమీ వినకుండా నానా యాగి చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుంది ప్రతిపక్ష పార్టీ నేతల తీరు అన్నారు, సుప్రీంకోర్టు నిర్ణయంపై మా స్పీకర్ గారు వారికి విధించిన గడువు లోగా నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము, దీనిపై రాద్ధాంతం చేయకుండా మీ ప్రతిపక్ష పాత్రను సరిగా పోషించండి ఆనాడు అధికారంలో ఉన్న నాడు ఆ నలుగురే మొత్తం నడిపించారు అధికారం పోయాక ఇప్పుడు ఇద్దరే నడిపిస్తున్నారు, మీరు ఎక్కడ అయినా చూడండి కేసీఆర్ కేటీఆర్ తప్ప ఎవరు కనిపించరు ఫోటోలలో ఫ్లెక్సీలలో మొన్న వరంగల్ సభలో కూడా ఆ ఇద్దరే మాట్లాడారు హరీష్ రావు ను కూడా పక్కకు నూకేస్తున్నారు , మీ ఇంట్లో గొడవను దోసుకున్న సొమ్ము పంపకాల్లో వచ్చిన గొడవలను దయచేసి మాకు మా తెలంగాణ ప్రజలకు అంటగట్టకండి అన్నారు.

మిగతా 7లో

## యోగా ద్వారా విద్యార్థుల మేధాశక్తి పెరుగుతుంది



**రాయికల్ జూలై 31(జనంసాక్షి):** మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్‌ను అంతర్జాతీయ యోగా శిక్షకుడు ఎస్. మాధవ రెడ్డి సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో యోగా ప్రాధాన్యతపై చర్చించారు.యోగా అభ్యాసం ద్వారా విద్యార్థుల మేధస్సు, ఏకాగ్రత, ఆరోగ్యం మెరుగవుతాయని ఆయన అన్నారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది ఈ యోగా కార్యక్రమంలో స్ఫూర్తిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. సంతోష్,గ్రంథాలయ దాత కాటిపెల్లి నారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి పాల్గొన్నారు.

### తహసిల్దార్ ఆధ్వర్యంలో

## పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ



**మేడిపల్లి జులై 31 (జనంసాక్షి):** మేడిపల్లి మండలం లోని పోరుమల్ల గ్రామములో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పౌర హక్కుల దినోత్సవ ప్రాముఖ్యత గురించి మరియు ప్రభుత్వం షెడ్యులు కులాలకు, విద్యార్థులకు అందించే స్కీమ్స్ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. మునిందర్ ,ఆర్.ఐ ప్రవీణ్, కార్యదర్శి ప్రశాంత్, ఏ. ఎస్. డబ్ల్యూ. శ్రీనివాస్ కానిస్టేబుల్ ఎం. సత్తయ్య ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**ముస్తాబాద్ జులై 31 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముస్తాబాద్ మండల నామాపూర్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్, స్టోర్ రూమ్‌లను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థులచే హిందీ ఇంగ్లీష్ పాఠాలను చదివించి పలు ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబాట్టారు. స్కూల్‌లోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు ఏమి తిన్నారు ఎలా ఉంది ఫుడ్ అని అడిగి తెలుసుకుని, టేబుల్ టెన్నిస్ గేమ్స్ ఆడాలని పేర్కొన్నారు. హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ వివరాలు తెలుసుకున్నారు.

## నూతన ఎంపీడీవోను సంబంధిచిన బిజెపి నాయకులు



**ముస్తాబాద్ జులై 31 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని లచ్చాలును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏళ్ల గిరిధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాసోడి రమేష్, మీసా శంకర్, బుర్ర శ్రీనివాస్ బత్తుల గణేష్ నాగేష్ , లీగల్ టీం మెంబర్ జక్కుల నూతన్ కుమార్, ధీటి సత్తయ్య, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్




**గంభీర్ రావు పేట, జూలై 31 (జనంసాక్షి):** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీర్ రావు పేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు.ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హఠావో నినాధంతో ప్రత్యేక కార్యక్రమాలు, కూడు,గుడు,గుడ్డ అమలు, దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల, మిడిల్ క్లాస్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు.మహిళలకు వడ్డి లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపులు చేశామని అన్నారు. గత పాలకులు వడ్డీ లేని రుణాల లబ్ది మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసికు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి మన జిల్లాలో ఒక పెట్రోల్ బంక్ దివ్యాంగుల ద్వారా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారాయణ పేట జిల్లాలో మొదటి సారి ప్రారంభిఝుచారని, అనంతరం సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటైందని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిచే 3వ పెట్రోల్ బంక్ సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని అన్నారు. రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్‌లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ లక్ష్మి, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా పదవి విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారుల సన్మాన మహోత్సవం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 31 (జనంసాక్షి) :** గౌస్ బాబా మహహ్మద్ అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, రీజనల్ ఇంటలిజెన్స్ అధికారి, కాంర్ల మునీందర్ రెడ్డి ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ ఇద్దరి పదవి విరమణ సన్మాన మహోత్సవం బుధవారం రాత్రి ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన మహోత్సవానికి హాజరైన టీఎన్జీవో, టీజీఓ నాయకులు ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... 34 సంవత్సరాలు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి వృత్తినే దైవంగా భావించి పని చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని జీవితంలో ఏదీ శాశ్వతం కాదని పేరు మాత్రమే శాశ్వతంగా ఉంటుందని ఉద్యోగులు గా వారు చేసిన సేవలు చిరస్మరనీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. ప్రజలు క్షేమంగా, సంతోషంగా జీవిస్తున్నారంటే పోలీస్ అధికారులు ప్రజా సంక్షేమం కోసం రాత్రనకా, పగలనకా, రాత్రింబవళ్లు కంటిమీద కులుకు లేకుండా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ బంధ బస్తులు, పికెటింగులు చేస్తూ అసాంఘిక శక్తులను నుంచి అల్లరి మూకల నుంచి కాపాడుతూ ప్రతి విషయాన్ని ఇంటెలిజెన్స్ నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తూ ప్రభుత్వం ప్రజలకు సానుకూల నిర్ణయాలు తీసుకునే విధంగా కృషి చేస్తున్నారన్నారని, వారి విశేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ హుస్నాబాద్ సదానందం, ఎస్బి.ఎసిపి శ్రీనివాస్, రిటైర్డ్ ఏసీబీ డిఎస్పి రమణమూర్తి, దారం శ్రీనివాసరెడ్డి తోపాటు టిజీవోల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, గంగారపు రమేష్, మామిడి రమేశ్రా, జేశ్వరరావు, బల్వీర్ సింగ్, ఇంటెలిజెన్స్ అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు బాయ్ బాయ్ కాంగ్రెస్‌కు జై జై



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 31 (జనంసాక్షి) :** వేములవాడ అర్బన్ మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నాగారం కనకవ్వ గురువారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో తన అనుచరులతో చేరింది.వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాగారం కనకవ్వ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితురాలై తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరమన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నమన్నారు.వారు నేటి నుండి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులుగా ఉంటారని, వారి బాగోగులు కాంగ్రెస్ పార్టీ చూస్కుంటుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ మహిళలకు రూ 20 వెల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.లోన్ బీమా ప్రమాద బీమా వంటి పథకాలను ప్రవేశ పెట్టారన్నారు.బీసీలకు కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగిందని మహిళాలు చెప్పున్నారన్నారు.గెలిచిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు.ప్రజా సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీలో కి రావాలని ఆయన పిలుపునిచ్చారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, నాయకులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలకు, విద్యార్థులకు రవాణాపై అవగాహన

- **పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్**

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలోని విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా సంస్థలపై ఉన్న ఆందోళన దృష్టిలో ఉంచుకొని, విద్యార్థుల జీవితాలను భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని ప్రతీ ప్రైవేటు పాఠశాల, కళాశాలలో విద్యార్థుల కోసం వినియోగిస్తున్న వాహనాల తనిఖీ, అలాగే విద్యా సంస్థలకు, విద్యార్థులందరికీ రవాణాపై అవగాహన చేపట్టనున్నట్లు పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు మార్గదర్శకాల అనుసారం ప్రతీ ప్రైవేటు పాఠశాల, కళాశాలలో వినియోగిస్తున్న వాహనాల తనిఖీ, విద్యా సంస్థలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేబడుతున్నట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు అన్ని విద్యా సంస్థలకు పెద్దపల్లి జోన్, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని విద్యా సంస్థలకు బుధవారం పోలీసులు అవగాహన కల్పించారని గుర్తు చేశారు. ఇదే విషయంగా జిల్లాలో సరైన చట్టపరమైన రవాణా అథారిటీ మార్గదర్శకాలు పాటించని ప్రతీ ప్రైవేటు పాఠశాల, కళాశాలలు, విద్యా సంస్థలను గుర్తించి చర్యలు తీసుకోవడం కోసమే తాను ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్ తెలిపారు. అంతేకాకుండా డ్రైవింగ్ స్కూల్ యజమాన్యాలు ఆర్టీఏ అప్రూవల్ తో నిబంధనలు పాటించాలి. డ్రైవింగ్ స్కూల్ కేవలం డ్రైవింగ్ నేర్పడం మాత్రమే వాళ్ళ బాధ్యత. డ్రైవింగ్ లైసెన్స్ లో జారీకి వారికి సంబంధం లేదు. రవాణా శాఖ మార్గదర్శకాల మేరకు అధికారులు టెస్టు నిర్వహించి లైసెన్స్‌లు జారీ చేయడం జరుగుతుందనీ వివరించారు. చేపట్టిన కార్యక్రమానికి జిల్లాలోని విద్యాసంస్థలు, అధికారులు, ప్రజలు తమ సహకారం అందించాలని సురేష్ కోరారు.



# హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వరద కాలువ సమస్య తక్షణమే పరిష్కరించాలి

**జమ్మికుంట, జులై 31 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద ముంపుకు గురి కాకుండా నిర్మాణ పనులను చేపట్టాలని వార్డు మాజీ కౌన్సిలర్ తూడి రవిచంద్రారెడ్డి గురువారం సాయిబాబా ఆలయం ఎదురుగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తూడి రవి చంద్రారెడ్డి మాట్లాడుతూ దీక్షకు కాలనీవాసులు మద్దతు తెలిపారని, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులు వరద కాలువను అనేకవంకలు తిప్పుతూ ఇష్టరీతిన నిర్మించారని ఎలాంటి ప్లానింగ్ లేకుండా చేయడం వల్ల ఇప్పటికే హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ముంపునకు గురై ఆస్తి నష్టం తో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉప ఎన్నికల సమయంలో మంత్రులు ఎమ్మెల్యేలు వచ్చి పరిష్కరిస్తామని చెప్పిన హామీ హామీగానే మిగిలిందని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 1000 కోట్ల నిధులతో జమ్మికుంట పట్టణ అభివృద్ధి తో పాటు ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద ముంపు కాకుండా చూస్తానని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు వరద కాలువ సమస్య పరిష్కరించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్ మద్దతు తెలిపి సమస్య పరిష్కారం కాకపోతే బిజెపి ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ హామీ దీక్ష విరమణ హౌసింగ్ బోర్డు వరద కాలువ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే కోటి పైచిలుకు నిధుల కోసం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని అవి రాగానే పనులు ప్రారంభిస్తామని అలాగే అక్రమ కట్టడాలను గుర్తించి 15 రోజుల్లో నోటీసులు అందజేస్తామని హామీ ఇవ్వగా కాలనీవాసులు రవిచంద్ర రెడ్డి దీక్షను విరమించేందుకు అంగీకరించారు అనంతరం మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరంపజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకట్ రెడ్డి, నసీరుద్దీన్, మల్లారెడ్డి, సారంగపాణి, కొము రారెడ్డితో పాటు పాల్గొన్నారు.

# పదవి విరమణ ప్రయోజనాలను ఉద్యోగి

**గోదావరిఖని, (జనంసాక్షి ):** పదవీ విరమణ ప్రయోజనాలను ఉద్యోగి ఆఖరి పని దినం రోజే అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా పని చేసి పదవీ విరమణ పొందిన ఆవునూరి మల్లయ్య , రేణి కుంట్ల పోచయ్య , కుమ్మరి రాయ పోషమ్మ లకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శాలువా కప్పి , పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు . ఈ సంధర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ తరువాత ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఇ ఎల్ ప్రయోజనం ప్రొసీడింగ్స్ ఈ రోజే వారికి అందిస్తున్నట్లు తెలిపారు. ఇక ముందు పదవీ విరమణ పొందేవారికి అదే రోజు గ్రాట్యుటీతో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కూడా అందజేస్తామని అన్నారు. సుదీర్ఘ కాలం నిర్వహించిన విధులకు ఒక్క సారిగా దూరం కావడం బాధగా ఉన్నప్పటికీ సర్దుకొని ఇతర వ్యాపకాల్లో నిమగ్నం కావాలని అన్నారు. ఇంతకాలం కుటుంబం కోసం శ్రమించిన వారిని కుటుంబ సభ్యులు గౌరవంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎసిపి శ్రీహరి , డిఇ జమీల్ , ఎఇమీర్ , ఆర్ఓ, ఆంజనేయులు , అకౌంట్స్ ఆఫీసర్ రాజు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , అకౌంటెంట్‌లు రాజ్ కుమార్ , రవి తేజ , మునిసిపల్ సిబ్బంది శ్రీ పాల్ , సాగర్ శంకర్ స్వామి , శశి కుమార్ పాల్గొన్నారు. కాగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు కార్యక్రమం అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురినీ కార్యాలయానికి చెందిన వేర్వేరు కార్లలో సగౌరవంగా ఇంటికి సాగనంపుతూ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు పలికారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదప్రాంతాలను పరిశీలించిన అధికారులు

**బోయిన్ పల్లి జులై 31 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు,రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న స్థలాలను గుర్తించే ప్రక్రియలో భాగంగా అధికారులు సిరిసిల్ల నుండి కరీంనగర్ దారి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వేములవాడ మండలం నాంపెల్లి కూడలి, రుద్రవరం, బోయిన్ పల్లి మండలం ఆరెపల్లి, కొదురుపాక కూడలి, ఆరెపల్లి వంతెన, వెంకట్రావుపల్లె వరకు ఉన్న ప్రమాదవంతమైన ప్రదేశాలను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు రంబుల్ స్ట్రిప్‌లు, స్టాడ్స్ లైట్స్, సోలార్ లైట్లు, హెజార్డ్ మార్కర్, ప్రమాద సూచిక మార్కర్లు ,వేగ నియంత్రణ పరికరాలను అమర్చేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించారు.ఈ చర్యల ద్వారా ప్రమాదాల నివారణకు జిల్లాలో గట్టి బేస్ ఏర్పాటు చేయాలని అధికారులు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు రక్షించేందుకు రోడ్డు భద్రత చర్యలు మరింత బలంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ తనిఖీలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్, ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు, రహదారి భవనాల శాఖ డిప్యూటీ ఇంజనీరు శాంతయ్య, ఏఈఈ వరప్రసాద్, నవ్య తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ చర్యల ద్వారా ప్రమాదాల నివారణకు జిల్లాలో గట్టి బేస్ ఏర్పాటు చేయాలని అధికారులు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు రక్షించేందుకు రోడ్డు భద్రత చర్యలు మరింత బలంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.



## మాజీ ఫుడ్ కార్పొరేషన్
# చైర్మన్ తిరుమల్ రెడ్డిని పరామర్శి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 31 (జనంసాక్షి) :** బిక్నూర్ మండల కేంద్రంలోని లక్ష్మీ దేవుని పల్లి గ్రామంలో ఇటీవలే మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి మాతృమూర్తి కొమ్ముల లింగమ్మ మరణించడంతో బిక్నూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో తిరుమల్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, పంపరి లతా శ్రీనివాస్, జూలూరి సుధాకర్, చాట్ల వంశీకృష్ణ, పిడుగు మమతా సాయిబాబా,,రంగా రమేష్, బండారి శ్రీకాంత్, ఇమ్రాన్, పాల్గొన్నారు.

# నిమిషంలో కుల ధ్రువీకరణ పత్రం




**పిట్లం,జూలై31,(జనంసాక్షి):** అన్ని ప్రభుత్వ పథకాలు,ఫీజు రీయింబర్స్మెంట్,కాలేజీల్లో,పాఠశాలల్లో ప్రవేశానికి కుల ధృవీకరణ పత్రం తప్పనిసరి.అయితే ఇంతకు ముందు మీసేవల కులం సర్టిఫికెట్ అప్లికేషన్ చేసుకొని తహసిల్దార్ కార్యాలయంలో ఇచ్చి వారం రోజుల వరకు వేచి ఉండాల్సి వచ్చేది.ఈ పత్రం కోసం విద్యార్థులు,ప్రజలు మీసేవలు,తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్లాల్సి ఉండేది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మీసేవల్లో కొత్త సేవ అందుబాటులోకి తీసుకువచ్చింది.నిమిషంలోపే మీసేవలో కులధ్రువీకరణ పత్రం ఇచ్చే ఏర్పాటు చేసింది.ఇందుకోసం దరఖాస్తు దారుడు పాత సర్టిఫికెట్ నెంబర్ చెపితే క్షణంలో సర్టిఫికెట్ వస్తుంది,పాత సర్టిఫికెట్ నెంబర్ గుర్తు లేకపోతే ఆధార్ నెంబర్ చెప్పిన సర్టిఫికెట్ తీసుకోవచ్చు.ప్రింట్ అయిన సర్టిఫికెట్ మీద తీసుకున్న తేది ప్రింటింగ్ అయి వస్తుంది అని,ఆ సర్టిఫికెట్ అన్ని రకాల పథకాలకు ఉపయోగించుకోవచ్చు అని నిర్వాహకులు తెలిపారు.

# దంపతులు ఇరువురికి ప్రశంశా పత్రాలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 31 (జనంసాక్షి) :**ఆనందిత్ ఫౌండేషన్ నిర్మల్ జిల్లా వారు యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారకుండా,దాని వల్ల కలిగే నష్టాలు ఇబ్బందులను వివరిస్తూ చైతన్యం కల్పించడానికి ఆ సంస్థ పాటలు,కవితల పోటీని నిర్వహించి పుస్తకం రూపంలో తీసుకరానున్నారు.వారు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ చైతన్యం కల్గించే రచనలు చేసినందుకు దోమకొండ కళాశాల జూనియర్ లెక్చర్ శేషారావు వైద్య,అంగన్వాడీ టీచర్ ఉమారాణి వైద్యను అభినందిస్తూ ఆ సంస్థ కార్యదర్శి అనిల్ దుగ్గి, సి.ఇ. ఓ లక్ష్మణ్ వాడెకర్,ప్రశంశా పాత్రలను అందించి కవులను అభినందించారు.

# ఘనంగా పదవి విరమణ



**కథలాపూర్ జిల్లా ప్రతినిధి జులై 31 (జనంసాక్షి) :** పీజీ హెచ్ఎం మోటూరి రవీందర్ గురువారం రోజున పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ లోకనీ శ్రీనివాస్, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఎంఈవో నరేష్, లక్ష్మి నరసయ్య, ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు అర్జున్ కిషన్ రావు రాజయ్య సుధాకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

● జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 31 (జనంసాక్షి) :** జిల్లాలో 30, 30 ఎ పోలీసు యాక్ట్ అమలు చేసున్నట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం తెలిపారు.కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ఆగష్టు 1 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిం నారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పౌరహక్కుల దినోత్సవము




**ఇబ్రహీంపట్నం, జులై 31,(జనంసాక్షి ) :** మండలం లోని ఎర్దండి గ్రామంలో మాల సంఘ భవనం నందు ఎర్దండి గ్రామ ప్రత్యేక అదికారి అద్యక్షతన పౌర హక్కుల దినోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎస్సీ బాయ్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గుడిసెల పెద్దలు గారు మాట్లాడు పలు అంశముల పై చర్చించి అభ్యంతరములు, అర్జీల సలహాలు తీసుకున్నారు. ఎస్సీ ఎస్టీలు వాళ్లకు సంబంధించిన హక్కుల గురించి , ముఖ్యంగా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ప్రోత్సాహకాల గురించి వివరించారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సామల్ల రమేష్ మాట్లాడుతూ ఏలాంటి కుల వివక్షత చూపించిన కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పూదరి మనోజ్, సంఘ అధ్యక్షులు నీరటి రమణ, వరుణ్,తిరుపతి గార్లు సంఘ సభ్యులు రవి, రతన్, నర్సయ్య,ప్రవీణ్ ,సుభాష్,ప్రసాద్, కుమార్ పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్‌ను పరిశీలిస్తున్న ఈవో రమేష్



**ముస్తాబాద్ జులై 31,(జనంసాక్షి ) :** మేజర్ గ్రామపంచాయతీ ఈవో రమేష్ ఓటర్ లిస్టును పరిశీలిస్తూ సిబ్బందితో పూర్తిస్థాయిలో పరిశీలించి చేర్పు మార్పులు పనిలో బిజీగా ఉన్నారు, పట్టణంలో 135 కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవడం జరిగింది, కొత్త ఓటర్ లిస్టు ఉన్నటువంటి పేర్లను పరిశీలించి ప్రతి వార్డులో నమోదు చేయడం జరుగుతుంది, అన్నారు, ఆయన వెంట పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడుదుల వెంకన్న, వైస్ ఛైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డి, పాలకవర్గ సభ్యులకు మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, మంథని మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దాడి క్రాంతికుమార్, రాపెల్లి సమ్మయ్య, అట్టెం వినయ్, దొరగొల్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, పోగుల సాగర్ పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాల

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 31 (జనంసాక్షి) :**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థను రద్దు చేయాలని పిడిఎస్ యూ (ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యాశాఖ నుండి అనుమతులు పొందకుండా బాన్సువాడలో శ్రీ చైతన్య పాఠశాల నడిపిస్తుండడంతో విద్యార్థి సంఘాల తరుపున గురువారం పాఠశాలకి వెళ్లి ధర్నా చేశామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ని ప్రశ్నించగా ఇది శ్రీచైతన్య పాఠశాల కాదని, కేవలం ట్యూషన్ సెంటర్ అని అర్ధరాహితమైన సమాధానాలు ఇస్తున్నారని, కావున ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా నడుస్తున్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలును తక్షణమే విద్యాశాఖ అధికారులు సీజ్ చేయవలసిందిగా డీఈఓను విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాన్సువాడలో విద్యార్థులను, తల్లిదండ్రులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థపై ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలకు పూనుకొని పాఠశాలలను ముసివేయకుంటే, ఎలాంటి అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలతో విద్యాశాఖ అధికారులు మమేకమయ్యారని అనుకోవాల్సి ఉంటుందని, దీనివల్ల విద్యార్థుల ఒక్క సంవత్సర కాలం భవిష్యత్ వ్యర్థం అవుతుందని, ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థి సంఘలు విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడి చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పుట్ట భాస్కర్, టీఎస్పీ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, పిడిఎస్ యూ (ఎస్) బాన్స్వాడ డివిజన్ నాయకులు ఎన్. సాయిబాబా, శివకుమార్, ఎండీ. ఫాజల్, అబ్దుల్ హాకిమ్, ప్రశాంత్, నిఖిల్, మేఘనత్, నవీన్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు గణేష్, వేణు గౌడ్, టీఎస్ఎఫ్ నాయకులు రవీందర్ గౌడ్, మహేష్, జీవన్ పాల్గొన్నారు.




# పట్టణ పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

● రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 31 (జనంసాక్షి) :** పట్టణ పరిశుభ్రతపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండలం, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ (99 )చెక్కులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులతో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాన్సువాడ పట్టణం మరియు గ్రామీణ మండలం 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5 వేల 336 రూపాయలను, బీర్కూర్ మండలం 30 మంది లబ్ధిదారులకు 30 లక్షల 3 వేల 480 రూపాయలను, నసరుల్లాబాద్ మండలం 23 మంది లబ్ధిదారులకు 23 లక్షల 2 వేల 668 రూపాయలను అందజేశారు. అదేవిదంగా వార్డులలో డ్రైనేజీ వ్యవస్థలను క్రమం తప్పకుండా శుభ్రపరచడం చాలా ముఖ్యం ఇది మురికి, వ్యర్థాలు మరియు ఇతర అడ్డంకులు పేరుకుపోకుండా నిరోధిస్తుందన్నారు. తద్వారా అధిక వర్షపాతం ద్వారా వచ్చే నీరు సాఫీగా ప్రవహించేలా చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకొనే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోండని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి దుర్గం శ్యామల శ్రీనివాస్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, నాయకులు జంగం గంగాధర్, అంజిరెడ్డి, ఎజాస్, ఖాలేఖ్, పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్, యండి. దావూద్, నార్ల ఉదయ్, మరియు బాన్సువాడ పట్టణ మరియు బాన్సువాడ గ్రామీణ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉన్నారు.



# సిపిఐ నూతన కమిటీ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 31 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో కామారెడ్డి పట్టణ సిపిఐ నూతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో వర్షాకాలం వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు అనేక ఇబ్బందులతో రోడ్లు సరిగాలేక మౌలిక వసతులు నీటి సౌకర్యం లేక విష జ్వరాలతో అనేక ఇబ్బందులకు గురయ్యారని, అధికార యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.పట్టణ ప్రజలు విష జ్వరాలతో ప్రైవేట్ ఆసుపత్రులలో చేరడం జరిగిందని, కనీస డ్రైనేజీ తాగడానికి నీళ్లు, రోడ్లు, సరిగాలేక పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని వారన్నారు. అలాగే కామారెడ్డిలో ఫర్టిలైజర్ షాప్‌లో కామారెడ్డి రైతులకు నకిలీ విత్తనాలు అధిక ధరలకు అమ్మడం జరుగుతుందని, ఆయిల్ కల్తీ వల్ల పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు అనారోగ్యాలకు గురవుతున్నారని, ప్రొబెల్స్ స్కూల్ వద్దగల రైల్వే బ్రిడ్జి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పాలకులు మారిన సమస్య అలాగే ఉందని, ప్రజలు సౌకర్యం కోసం బ్రిడ్జిని నిర్మించాలని, ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని వారన్నారు. అదేవిధంగా కామారెడ్డి ప్రాంతంలో అక్రమంగా ఇండ్ల నిర్మాణం కొనసాగుతున్న మున్సిపల్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని టీచర్స్ కాలనీ, బతుకమ్మ కుంట, విద్యానగర్, అశోక్ నగర్, చర్చి, ప్రాంతం వాంబే కాలనీ, ఇందిరానగర్, కాలనీ లాంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ మాఫియా పార్టీలకతీతంగా వ్యవహరిస్తున్నారని. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, వీటిని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఇందిరమ్మ పథకం పూర్తిగా సమీక్ష చేయాలని, నిరుపేదలకు ఇండ్లు స్థలమున్న వారికి ఐదు లక్షల రూపాయలు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలను గ్యాస్ ధర లాంటి పెట్రోల్ తగ్గించాలని వారన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. ఈనెల 6న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. కొత్తగూడెం ఎమ్మెల్యే మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి .పద్మ. మరియు సిపిఐ కామారెడ్డి సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది హాజరవుతారని వారన్నారు.అనంతరం కామారెడ్డి సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శిగా. పి బాలరాజ్. సహాయ కార్యదర్శులుగా. కే శ్రీనివాస్ రాజిరెడ్డి. పట్టణ కోశాధికారిగా ఎండి. రఫిక్. పట్టణ కమిటీ సభ్యులుగా డి అశోక్ భీమయ్య, ఎం ప్రవీణ్ బాజీ, పి శివప్రసాద్, అఖిల, శ్యామల, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.



# క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

**గంభీరావుపేట జూలై 31 (జనంసాక్షి):** గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామంలో క్షయ వ్యాధి అవగాహన పై టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించచడం జరిగింది. మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ గ్రామం గంభీరావుపేట ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు. టి.బి సూపర్వైజర్ మహిపాల్, మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం .వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో 135 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 14 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్‌కి పంపించమన్నారు. 25 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్రే, కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వేణుగోపాల్ రెడ్డి , రమేష్,టి.బి సూపర్వైజర్ మహిపాల్, టిబి నోడల్ అమరావతి, శిల్ప, భారతి, ఏన్ఎ ప్రమీల, రాజేశ్వరి, విజయ,మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాదయాత్రను విజయవంతం చేయండి

**ఆర్మూర్,జూలై 31 ( జనంసాక్షి):** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కు కొనసాగింపుగా, 18 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు,ప్రజలకు మరింత చేరువుగా చేరి మెరుగుపరుచుకునేందుకు ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ డిసిసి ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్‌లో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అలూర్,గగ్గుపల్లి మీదుగా పాత బస్టాండ్ వరకు 10 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు.తిరిగి మూడవ తేదీ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు పాత బస్టాండ్ లో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. అనంతరం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం ఉంటుందన్నారు.ఈ పాదయాత్రలో జిల్లాకు సంబంధించిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి,షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి,బాల్కొండ బాధ్యులు సునీల్ రెడ్డి,రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు, అన్ని మండలాల అధ్యక్షులు,చైర్మన్లు ,పెద్ద మొత్తంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పండిత్ పవన్, అయ్యప్ప శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను,మాజీ కౌన్సిలర్లు, ఆర్మూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు భూమేష్, మండలాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలలో నాణ్యత లేని పనులు చేపట్టారు

- **బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బిరుదు గట్టయ్య**

**ముత్తారం జూలై 31(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే లోపల విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించాలని గత ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో ద్వారా మండలంలో అనేక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది.అందులో భాగంగా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసి పాఠశాలకు రూ.లక్షలో నిధులను మంజూరు చేసిందని బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బిరుదు గట్టయ్య అన్నారు.గురువారం రోజున జిల్లా పరిషత్ పాఠశాలను అయన సందర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలలోని మరుగు దొడ్ల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం,ఫ్యాన్‌లు, లైట్లతోపాటు పాఠశాలలోని వరండా వంటి పనులను పూర్తి చేసారని అన్నారు.కాని ప్రభుత్వం మారడంతో ఆ పేరు ను మార్చి అమ్మ ఆదర్శ పాఠశాలతో పనులను చేపట్టడం జరిగిందని ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలో పేరుతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించాలనే ఉద్దేశంతో లక్షలరూపాయలు ఖర్చు చేస్తే పాఠశాలలో మాత్రం నామమాత్రంగా నాణ్యతలేని పనులు చేసారని ఆరోపించారు.పాఠశాలలోని వరండా సక్రమంగా పనులు చేపట్టకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిల్వ ఉందుతుందని ఆరోపించారు.అంతేకాకుండా కురుస్తున్న వర్షాలకు పాఠశాలలోని గధులలో నీరు నిరుస్తున్నయని విద్యార్థులు చెప్పడం జరుగుతుందని తెలిపారు.ఎప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



# ముగిసిన రీజినల్ స్థాయి కోకో పోటీలు

**చొప్పదండి ,జూలై 31( జనంసాక్షి):** చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో జరుగుతున్న రీజనల్ స్థాయి కోకో పోటీలు గురువారం ముగిశాయి .ముగింపు సమావేశానికి కలెక్టర్ పమేలసత్పత్తి హాజరై చొప్పదండి నవోదయ విద్యాలయంలో జవహర్ నవోదయ విద్యాలయాల రీజనల్ స్థాయి కోకో పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలోని 77 జవహర్ నవోదయ విద్యాలయాలనుండి 529 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ,విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు ఏర్పాటు చేసిన విద్యాలయ ప్రిన్సిపల్ మంగతాయారును ఆమె అభినందించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమం లో జవహర్ నవోదయ విద్యాలయ పిటిలు వేణుగోపాల్ రాధిక ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేరళ రాష్ట్రాల టీచర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యా సిబ్బంది పాల్గొన్నారు.



## రాయికల్‌లో దొంగతనానికి పాల్పడిన దుండగులు

- **తులం బంగారు నెక్లెస్, నాలుగు లక్షల నగదు అపహరణ**



**రాయికల్ జూలై 31 (జనంసాక్షి):** రాయికల్ పట్టణంలో బుధవారం రాత్రి చోరీ ఘటన కలకలం రేపింది. పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు సమీపంలో నివాసం ఉండే మోర శంకర్ బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహా మండలంలోని కిష్టంపేట గ్రామానికి ఓ శుభకార్యానికి వెళ్లారు.రాత్రి ఒంటి గంట సమయంలో తిరిగి ఇంటికి వచ్చిన శంకర్, తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి, తక్షణమే పోలీసులకు సమాచారం అందించారు. ఇంటిలో సుమారు తులంనర బంగారు నెక్లెస్, రూ.4 లక్షల నగదు దొంగలు అపహరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహాయంతో విచారణ ప్రారంభించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు సీఐ సుధాకర్, ఎస్సై సుదీర్ రావు తెలిపారు.

## మంత్రి చొరవతో మంచినీటి బోరు ఏర్పాటు



**ముత్తారం జూలై 31(జనంసాక్షి) :** ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలపడంతో స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు చొరువతో గురువారం రోజున దేవాలయం వద్ద బోరు వేయడం జరిగిందని మాజీ సర్పంచ్ పులిపాక నగేష్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేస్తున్న బోర్వెల్ పనులను మాజీ సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మంచినీటి సమస్యను తీర్చడానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి లకు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు లింగం రామయ్య, ఇరుగురాళ్ల రాజమల్లు, కూరాకుల పర్వతాలు, ఇండ్ల సది, మామిడి సంపత్, గంగుల కుమార్, ఇందారపు నవీన్, లింగం చంద్రయ్య,రావుల రాజ్ కుమార్, రావుల కుమారస్వామి, గంగుల రాజయ్య, బండి శంకర్, మామిడి రామయ్య, బియ్యల కిరణ్ తోపాటు గ్రామస్తులు కూరాకుల ఓదెలు, లింగం రాజయ్య, మల్లయ్య, నూనెటి ఓదెలు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్‌లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ



**ఆర్మూర్,జూలై 31 ( జనంసాక్షి):**జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 29, 30 తేదీలలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో ఆర్మూర్ కు చెందిన కేజీబీవీ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీ, 7 మెడల్స్ గెలుచుకున్నారు. అండర్ 16 లాంగ్ జంప్ లో పి,అంజనిప్రియ మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించి నేరుగా స్టేట్ కాంపిటేషన్‌కు ఎన్నికయ్యారు .డి.జ్ఞానేశ్వరి మూడో స్థానంలో ఉంది బ్రోన్జ్ మెడల్ గెల్చుకున్నారు. అండర్ 14 లంగ్ జంప్ లో సిహెచ్ నిత్యశ్రీ రెండో స్థానంలో ఉండి సిల్వర్ మెడల్ గెల్చుకున్నారు. అండర్ 18 లాంగ్ జంప్, రన్నింగ్ లో వై,అను రెండో స్థానంలో ఉండి రెండు సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నారు. షాట్ పుట్ లో నందిని మూడో స్థానంలో నిలిచి బ్రోంజ్ మెడల్ గెలుచుకన్నారు. అండర్ 12 లాంగ్ జంప్‌లో ఎస్ సాత్విక రెండో స్థానంలో ఉండి సిల్వర్ మెడల్ సాధించి ఆర్మూర్ కేజీబీవీ పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. ఈ సందర్భంగా పిఈటి వీణ, విద్యార్థినులను ప్రత్యేక అధికారిని గంగామణి, ఉపాధ్యాయులు అభినందించారు.

# గంగమ్మ విగ్రహ ప్రతిష్ట



**రాయికల్ జూలై 31(జనంసాక్షి):** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురువారం రోజున పెద్దవాగు నది తీరాన గంగమ్మ కమిటీ ఆధ్వర్యంలో గంగాదేవి, పరమశివుని విగ్రహల ప్రతిష్టలు పండితులు కృష్ణ ప్రసాద్ శర్మ, సంతోష్ లు ఘనంగా నిర్వహించారు.మహిళలు బెల్లపు అన్నం వండుకొని బోనం నెత్తిపై పెట్టుకుని జంబి గద్దె నుండి పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య, భక్తి పాటలతో పెద్దవాగు గంగమ్మ తల్లికి, మా పిల్లలు, మా కుటుంబాలు, బాగుండాలని మనసారా మొక్కుకొని నైవేద్యం సమర్పించారు.. అనంతరం భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, గంగమ్మ తల్లి కమిటీ సభ్యులు, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, గంగపుత్ర సంఘ సభ్యులు, దాతలు, డాక్టర్ కాటిపెల్లి నారాయణరెడ్డి, కొడిమ్యాల రావు, విగ్రహ దాతలు ఉట్నూరి రవి, మరిపెల్లి నారాయణ గౌడ్, చెన్నమనేని వంశీయులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువకులు, మహిళా సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

## బీసీ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి




**బోధన్, జూలై 31 ( జనంసాక్షి ) :** రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఏకం అవ్వాలన్న ఉద్దేశంతో ఆగస్టు 7వ తేదీన గోవాలో నిర్వహించే బీసీ 10వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఓబీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలో అయన బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెసు సంతోష్ తో కలిసి చలో గోవా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ మహాసభలకు బోధన్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు రవిశంకర్ గౌడ్, జక్కు సంజీవ్ పటేల్, కార్తీక్, సత్యనారాయణ, శివ ఉన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ




**మంథని, (జనంసాక్షి) :** మంథని బార్ అసోషియేషన్ లో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ యం.వరలక్ష్మి ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష హాజరు కానున్న యువ న్యాయ వాదులకు ఫ్రీ ఆన్లైన్ గైడెన్స్ కు సంబంధించిన పోస్టర్, బ్రోచర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కోచింగ్ ను యువ న్యాయవాదులు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.ఎల్.ఎన్ హరిబాబు,సింగరేణి సంస్థ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సి.రమణ్ కుమార్ రెడ్డి,లీగల్ సెల్ జాయంట్ కన్వీనర్ బండ మాధురి,న్యాయ వాదులు డి.విజయ్ కుమార్,ఆర్ల నాగరాజు,శశిభూషణ్ కాచె,షభానా,వ్యాస్ కుమార్ పాల్గొన్నారు.

## కాశీ జగద్గురువు దర్శించుకున్న భక్తులు



**పిట్లం,జూలై31,(జనంసాక్షి):** మండల కేంద్రానికి బుధవారం రాత్రి కాశీ జగద్గురువు డా. చంద్రశేఖర శివాచార్య మహాస్వామి వచ్చారు.వీరికి శ్రీసిద్ది రామలింగేశ్వర పూజ దుకాణం యజమాని గురునాథ్ స్వామి దంపతులు పాదుక పూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం స్వామి భక్తులకు దర్శనం ఇచ్చి,తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఓం పంతులు దంపతులు,భక్తులు పాల్గొన్నారు.

# అంగడిబజారు అంగన్వాడి కేంద్రం నుండి సరుకులు తరలింపు

- సూపర్వైజర్ తీరుపై గ్రామస్తుల ఆగ్రహం
- ఎడపల్లి మండలంలో పర్యవేక్షణ కరువైన కేంద్రాలు



**ఎడపల్లి, జూలై 31 ( జనంసాక్షి ) :** ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం వారి ఎదుగుదలతో పాటు మెరుగైన ఆహారాన్ని అందించడంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న సరుకులు అంగన్వాడి టీచర్లు, ఆయాలకు కల్పవృక్షంగా మారాయనే ఆరోపణలు ఎడపల్లి మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. అయితే కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్లు సదరు టీచర్లు, ఆయాల నుండి చేతివాటం ప్రదర్శించడంతోనే ఎడపల్లి మండలంలో అంగన్వాడి టీచర్లు ప్రభుత్వము అందించే సరుకులను పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇక్కడ విధులు నిర్వహించే సూపర్వైజర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించిన పాపాన పోలేదని మండల ప్రజలు బాహటంగా ఆరోపిస్తున్నారు. ఎందుకు ఉదాహరణగా గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజారు వద్దగల అంగన్వాడి కేంద్రంలోని సరుకులను విక్రయించేందుకు తరలిస్తుండగా గ్రామ యువత నిఘాపెట్టి వారిని పట్టుకున్న సంఘటనగా చెప్పవచ్చు. ఇక వివరాల్లోకి వెళితే ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్లో ఉన్న అంగన్వాడి కేంద్రం నుండి బియ్యం, పాలు, బాలామృతం అక్రమంగా తరలిస్తుండగా కాలనీ యువకులు పట్టుకున్నారు. గత కొంతకాలంగా యువకులు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపినప్పటికీ ఎలాంటి మార్పు లేదు. యువకులే నిఘా పెట్టి గురువారం ఉదయం బియ్యం సైకిల్ పై తరలిస్తుండగా పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన గ్రామంలో చర్చనీయాంశం అయింది. కేంద్రాలను పర్యవేక్షించే సూపర్వైజర్ ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో పరిస్థితి చేయి దాటిందని గ్రామస్తులు అనుకుంటున్నారు. కేంద్రంలో ఆయా గంగామణి బదులుగా కుటుంబీకులు విధులు నిర్వహిస్తున్నారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా కేంద్రాలు నడుస్తున్నప్పటికీ, పట్టించు కోకపోవడంతో స్థానిక యువకులు నిఘా పెట్టి వ్యవహారాన్ని బయటపెట్టారు. కాగా అంగన్వాడి కేంద్రం నుండి అక్రమంగా తరలిస్తున్న సరుకులను పట్టుకున్న యువకులు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ముత్యాల రమ మాట్లాడుతూ, కేసు దర్యాప్తులో ఉందని ఇందుకు సంబంధించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం – సీడీపీవో బియ్యం, పాలు, బాలామృతం పక్కదారి పట్టించిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని బోధన్ సీడీపీవో పద్మ స్పష్టం చేశారు. అయితే ప్రాథమికంగా చేపట్టిన విచారణలో ఆయా కోడలు ఈ ఉదంతంకు కారణమన్నారు. అయితే సూపర్వైజర్ పర్యవేక్షణ లోపంతో పాటు అంగన్వాడి టీచర్ బాధ్యతా రాహిత్యం అని ఆమె స్పష్టం చేశారు. ప్రాజెక్టు లెవల్ లో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సీడీపీవో పద్మ వివరించారు.

# హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌కు ఆత్మీయ వీడ్కోలు



**మంథని, (జనంసాక్షి) :** హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ – అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ – అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.


# తానాకలాన్ గ్రామంలోని గ్రామదేవతల ఆలయాలలో చోరీ

- వెండి వస్తువులు అపహరణ



**ఎడపల్లి, జూలై 31 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం తానాకలాన్ గ్రామశివారులో మహాలక్ష్మి, మత్తేడు పోచమ్మ, తుల్జాభవాని, పెద్దమ్మ కొలువైన అమ్మవార్ల ఆలయాలలో, అలాగే శివాలయంలో గుర్తు తెలియని దుండగులు గురువారం దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయ హుండీలు ధ్వంసం చేసి, విగ్రహాల అలంకరణ సామగ్రి దోచుకుపోయారు. ఇటీవలి రోజుల్లో పోచారం గ్రామ దేవాలయ ధ్వంసం ఘటన మరువకముందే ఈ ఆలయాలలో దోపిడీలు చోటుచేసుకోవడం గ్రామస్థులలో తీవ్ర భయాందోళన కలిగిస్తోంది. ఉదయం ఆలయానికి వెళ్లిన గ్రామస్థులు ఈ దోపిడీ విషయాన్ని గమనించి వెంటనే ఎడపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. గ్రామస్థులు ఆలయాలకు రక్షణ కల్పించాలని, పోలీస్ శాఖ గస్తీ బలగాలను పెంచాలని కోరుతున్నారు.ఈ ఘటన నేపథ్యంలో గ్రామాల్లో భద్రతా చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.దోచుకెళ్లిన సొత్తు విలువ 5 వేల రూపాయలు ఉంటుందని ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు.

# ఆగస్టు 5న ఆర్మూర్‌కు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 31 (జనంసాక్షి) :** ఆగస్టు 5 నాడు ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఎంఆర్ గార్డెన్స్‌లో జరుగు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక గర్జన సదస్సుకు హాజరై విజయవంతం చెయ్యాలని బీడీ కార్మికులకు, వృద్ధులకు విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశాన్ని ఎంఆర్పీయస్ సీనియర్ నాయకులు గద్దల రాజేశ్వర్ మాదిగ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంఆర్పీయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్ మాదిగ పాల్గొనడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ దారుల 2000 నుంచి 4000, వికలాంగులకు 4000 నుంచి 6000, కండరాల క్షీణించిన వారికి 15000 రూపాయలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చెయ్యడం జరిగిందని, లేకుంటే ఈ రాష్ట్రంలో ఉన్న 45 లక్షల పెన్షన్ దారులు ప్రభుత్వంపై తిరుగుబాటు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి లక్కోర గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. వీహెచ్పీయస్ గ్రామ కన్వీనర్ గా దేవబోయిన గంగు, గ్రామ అధ్యక్షులుగా గొర్రె లింగవ్వ, గ్రామ ఉపాధ్యక్షులుగా ఆవల సత్తెగంగు, గ్రామ కార్యదర్శిగా చెన్నూరు సుగుణ, గ్రామ అధికార ప్రతినిధిగా ఉప్పరి సంగీత, గ్రామ సహాయ కార్యదర్శిగా రొద్ద స్వప్నలను ఎన్నుకున్నారు.

# యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## ంనిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ంనగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

జాప్యానికి తావు లేకుండా ఆయా విభాగాల వారీగా పనులను విభజించుకుని, ఏకకాలంలో జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కాలూర్ లో ట్యాంక్ నిర్మిస్తున్న ప్రాంతానికి ఆనుకుని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నందున, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అవసరమైన సామాగ్రిని, సరిపడా సంఖ్యలో కూలీలను వినియోగిస్తూ నిర్విరామంగా పనులు జరిపించాలని, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. దుబ్బ ప్రాంతంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ విస్తరణ పనులను పరిశీలించారు. పనులు మందకొడిగా సాగడం పట్ల కలెక్టర్ గుత్తేదార్లను నిలదీశారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని, పైప్ లైన్ విస్తరణతో పాటు నల్లా కనెక్షన్ల నూతన పైప్ లైన్ పనులను కూడా ఏకకాలంలో సమాంతరంగా చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖలీల్ వాడి, అహ్మదిబజార్ సమీకృత వెజ్-నాన్వెజ్ మార్కెట్ యార్డులను కలెక్టర్ సందర్శించి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడువు లోపు పనులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని అన్నారు. ఏ చిన్న పని కూడా పెండింగ్ లో ఉండకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాత గంజును సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఆక్రమణల వల్ల ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి కలెక్టర్ దృష్టికి తేగా, తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నాగారంలోని రాజీవ్ గృహకల్ప భవన సముదాయాలను పరిశీలించారు. లబ్దిదారులకు వాటిని కేటాయించేలా అవసరమైన మరమ్మతులు చేయించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఆకతాయిలు, అసాంఘిక శక్తులను నిలువరించేందుకు వీలుగా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బయో మైనింగ్ సులభం అవుతుందని అన్నారు. మరింత పెద్ద మొత్తంలో కంపోస్ట్ తయారీ కోసం అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.

**బస్తీ దవాఖాన, పాఠశాల ఆకస్మిక తనిఖీ :**
కాగా, ఖానాపూర్ లోని కమ్యునిటీ హాల్ లో కొనసాగుతున్న బస్తీ దవాఖానాను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్సల కోసం వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పీ.హెచ్.సీ తరహాలోనే అన్ని రకాల సేవలు అందిస్తూ, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కాగా, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించిన వ్యర్థాలను రోజువారీగా సేకరిస్తూ నిర్దేశిత ప్రాంతంలో డిస్పోజ్ చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇన్సినరేటర్ జిల్లాలో అందుబాటులో ఉన్నందున బయో వేస్టేజ్ ప్రక్రియ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ కాలూర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి, మధ్యాహ మద్యాహ్న భోజనం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. మెనూలో పొందుపర్చిన విధంగా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని హెచ్.ఎంకు సూచించారు.

**ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ :**
జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మోపాల్ మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కాగా, ఎరువుల నిల్వలతో కూడిన వివరాలను స్టాక్ బోర్డు పై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్ని ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాలలో విధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. అయన వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, ఈ.ఈ మురళీమోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌కు సుప్రీం కోర్టు చెంపపెట్టు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కవిత కు బీసీ ల పై అంత ప్రేమ ఉంటే మీ నాన్న ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ఎందుకు చేయమని ధర్నా చేయలేదు అయినా ఇప్పుడు డిల్లీ లో ఉంది ఆ ఆర్డినెన్సు వెళ్ళి డిల్లీ లో చేయండి ఇక్కడ కాదు మీ డ్రామా లు అన్నారు,ఇగ ఈ బీజేపీ వాళ్ళు ప్రతి దానికి మేమే ఇస్తున్నాం అంటూ అంటున్నారు ఇక్కడ ఇచ్చిన సన్న బియ్యం మీరు పాలిస్తున్న ఎన్ని రాష్ట్రాల్లో ఇస్తున్నారు? చెప్పాలి మీరే,200 కోట్ల ఉచిత ఆర్టీసీ ప్రయాణాలు జరిగాయి ఆనాడు మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం ఇస్తే అడ్డగోలుగా వాగుతు మహిళలను కించపరిచారు ఇక ఆ మాటలు నేను చెప్పను కానీ ఇప్పుడు కేటీఆర్ మీరు ఏం మాట్లాడతారు గత పది సంవత్సరాలలో నీళ్లు నియామకాలు నిధులు అన్ని మీ కుటుంబానికే పాయే, కానీ మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నుండి ప్రజల సంక్షేమమే రాష్ట్ర అభివృదే లక్ష్యంగా పనిచేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నాము అన్నారు, అది ఓర్వలేకనే ఈ పస లేని ఆరోపణలు బిజెపి బిఆర్ఎస్ మిత్ర బంధం , కేటీఆర్ ప్రతీసారి ఢిల్లీ వెళ్ళినప్పుడు జరిపే చీకటి మంతనాలు మొన్న పక్క రాష్ట్రం ఎంపీ సీఎం రమేష్ గారి మాటలతో బట్టబయలైంది తెలంగాణ ప్రజలు ఎప్పటికీ బీజేపీ బీఆర్ఎస్ లను నమ్మే పరిస్థితుల్లో లేరు ప్రజలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు,వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మహిళా అధ్యక్షులు వనిత ,మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు గుడ్లు సరఫరా చేసే టెండర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 31 (జనంసాక్షి)**
కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు గుడ్లు సరఫరా చేసేందుకు వేసిన టెండర్లను గురువారం కలెక్టర్ సమక్షంలో తెరిచారు.కామారెడ్డి జిల్లా పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు మరియు రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లకు 2025-26 సంవత్సరానికి అవసరమైన గుడ్ల సరఫరా కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో భాగంగా, టెక్నికల్ బిడ్‌లను గురువారం ఉదయం కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్, కామారెడ్డి లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ డిపిసి చైర్మన్ కార్యాలయంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యం లో, డిపిసి సభ్యుల సమక్షంలో, బిడ్డర్ల సమక్షంలో తెరవడం జరిగింది. ఇద్దరు బిడ్డర్ లు మాత్రమే పాల్గొనటం జరిగినది.బిడ్డర్ల నుండి అందిన టెక్నికల్ బిడ్‌లను నిబంధనల ప్రకారం పరిశీలించడం జరిగింది. అర్హత కలిగిన బిడ్డర్లను ఆర్థిక బిడ్డుల దశకు ఎంపిక చేయడం జరిగినదని గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

వేములవాడ (జనంసాక్షి):
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించారు.ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని ఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మహిళ డిగ్రీ కాలేజీలో వైద్యశిబిరం

**వేములవాడ, జులై 31 (జనం సాక్షి):**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామ పరిధిలో గల ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ మహిళ డిగ్రీ కాలేజీలో వైద్య శిబిరం నిర్వహించారు. వేములవాడ రూరల్ మండలం లోని హనుమాజీపేట వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ పెంచలయ్య అధ్యక్షతన ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ మహిళా కాలేజీలో 185 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 164 మందికి హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సుభాషిని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిస్థితుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ లహరి, డాక్టర్ మధు ప్రవచిని, డాక్టర్ సప్న , ఆరోగ్య పర్యవేక్షకురాలు ఝాన్సీమణి, ఏఎన్ఎంలు సృజన, లలిత, శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**వేములవాడ(జనంసాక్షి):**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ మధు మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నోట్ బుక్స్ అందజేశారు. పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు గురువారం వీటిని పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకొని తోటి వారికి వీలైనంత సహాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పబ్బర్తి రాజారత్నం, కోటేశ్వర్, హమీద్, చంద్రమౌళి, ట్రస్ట్ సభ్యులు పాత సంతోష్, రాజేందర్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన వేముల శ్రీనివాస్

- సన్మానించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్
- ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



**సైరాపూర్ జూలై 31 (జనంసాక్షి) :** సైదాపూర్–ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అనేకమంది విద్యార్థులను తీర్చదిద్దే అవకాశం ఉంటుందని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని దుద్దెనపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు వేముల శ్రీనివాస్ ను గురువారం తాపస్ మండల అధ్యక్షుడు ద్యావనపల్లి శ్రీకాంత్ రావు టిటియూ మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు నరేంద్ర ప్రసాద్ తో కలిసి హన్మండ్ల భాస్కర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ వేముల శ్రీనివాస్ దాదాపుగా 30 సంవత్సరాలు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాపస్ మండలాధ్యక్షుడు ద్యావనపల్లి శ్రీకాంత్ రావు టిటియు మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు నరేంద్ర ప్రసాద్ ఉపాధ్యాయులు శోభ జయసుధ పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పలుపాఠశాలలను ఆకస్మిక తనిఖీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 31 (జనంసాక్షి):** కామారెడ్డి నియోజక వర్గం పరిధిలోని కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అదేవిధంగా కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల స్థితిగతులను తెలుసుకొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈయన వెంట ఆయా గ్రామాల విద్యా కమిటీ చైర్మన్‌లు ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు ఉన్నారు.

### ఈనెల 5న జిల్లా కేంద్రాలలో

## ఎంఎస్‌పిసి ఆధ్వర్యంలో ధర్నా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 31 (జనంసాక్షి) :** ఈనెల 5న జిల్లా కేంద్రాల్లో యుఎస్పిసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఉంటుంది కావున జిల్లాలోని ఉపాధ్యాయులందరూ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ధర్నా కరపత్రాన్ని కామారెడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లిలో గురువారం ఆవిష్కరచారు. ఈ కార్యక్రమంలో డి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సి.ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్, డి.టి. ఎఫ్ నాయకులు బాబురావు,సాయిలు, కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం



**సదాశివ నగర్ జూలై 31 (జనంసాక్షి ) :** పిఆర్‌టియు మండల అసోసియేట్ అధ్యక్షుడు హనుమంతుల బాలకిషన్ మాట్లాడుతూ గత 22సంవత్సరాలుగా పోరాడుతున్నటువంటి 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ లోకి తీసుకురమ్మని హైకోర్టు తీర్పు ఇవ్వడం చారిత్రాత్మకం. ప్రభుత్వం వెంటనే స్పందించి 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ అమలు చేయాలని కోరడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకు రావాలని కోరడం జరిగింది. వీరి వెంట పూర్ణ రావు సతీష్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎంపీ నిధులతో రెండు బోర్లు మోటార్లు మంజూరు

- ప్రజల త్రాగునీటి సమస్య తీర్చడమే బిజెపి లక్ష్యం
- మండల అధ్యక్షుడు కోడె రమేష్

**గంభీరావుపేట జూలై 31( జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గంభీరావుపేటలో తాగునీటి సమస్య గురించి తెలుపగా వెంటనే స్పందించి గంభీరావుపేట పట్టణ కేంద్రానికి ఎంపీ నిధుల నుండి రెండు బోర్లు మోటార్లను అనుమతిని ఇచ్చినందున నేడు భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని బీసీ డబుల్ బెడ్ రూమ్ వద్ద ఒక బోరును మరియు పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గల జిపి ట్యాంకు వద్ద రెండవ బోరులు వేయడం జరిగింది, రెండు బోర్లను మోటార్లను సాంక్షన్ చేసి మండల కేంద్రానికి మరిన్ని అభివృద్ధి నిధులు కేటాయిస్తానని సంజయ్ కుమార్ తెలియజేశారని మండల అధ్యక్షులు కోడె రమేష్ తెలిపారు.పట్టణ కేంద్రంలోని ప్రజల దాహార్తిని తీర్చినందున భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరపున గ్రామస్తులు తరపున



రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి ఎంపీ బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్ కోశాధికారి నాగరాజు గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు సీనియర్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ కృష్ణ కాంత్ పుల్యానాయక్ నర్సింలు రాజిరెడ్డి బాలరాజు నరేష్ నవీన్ రాజు నరేష్ మంద శ్రీనివాస్ రోడ్డ రాజు అధిక ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ వెంకన్నను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియామకమైన కుడుదుల వెంకన్నను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ డైరెక్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించినారు. గురువారం మంథని ఏఎంసి కార్యాలయంలో వెంకన్నకు టోపీ బహుకరించినారు. డైరెక్టర్లు కన్నెబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రావికంటి వెంకటేష్‌లతో పాటు పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు విజయంలో వెంకన్న కీలక పాత్ర పోషించారని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ ద్వారా తగిన గుర్తింపు లభించిందని అన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వెంకన్నను ఏఎంసి చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో



సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, లెక్కల కిషన్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు ఊదరి శంకర్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, దొరగోర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు పర్శవేని మోహన్,ఆరెల్లి వరుణ్, పాల్గొన్నారు.

## రీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 31 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి గురువారం (జూలై 31, 2025) రోజు పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన డి. రాజేందర్ (40 సంవత్సరాలు), జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. వెంకటేశ్వర్లు (36 సంవత్సరాలు), ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన కె. దామోదర్ రావు (40 సంవత్సరాలు), రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా పనిచేసిన ఇ. గోపాల్ రెడ్డి (36 సంవత్సరాలు), రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన వై. చంద్రమౌళి (36 సంవత్సరాలు), ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. మల్లయ్య (42 సంవత్సరాలు), సాయుధ దళ విభాగంలో ఏఆర్ ఎస్సైగా పనిచేసిన ఎం. మహేందర్ రెడ్డి (41 సంవత్సరాలు) ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని



విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ళ పర్యవేక్షణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 31 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలో గల మల్కాపూర్,తుజాల్పూర్, షేర్ బిబిపేట్ గ్రామాలలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుతారి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమా గౌడ్ మండల యువజన అధ్యక్షులు మల్లు గారి మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు నరసింహారెడ్డి, పరశురాములు, నాగరాజు గౌడ్, రాకేష్ రెడ్డి, పుట్ట మల్లేష్, నారాయణ రెడ్డి, లింగం, పాల్గొన్నారు.



# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కరెంటు కట్..

- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను వెంటాడుతున్న బ్యాగ్ బిల్లింగ్ భయం..
- బకాయిలు చెల్లించాలంటూ విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తున్న అధికారులు..
- ఆందోళన లో సిరిసిల్ల నేతన్నలు..
- ప్రశ్నార్థకమవుతున్న పరిశ్రమ మనుగడ..





**రాజన్న సిరిసిల్ల బ్యూరో జూలై 31 (జనంసాక్షి)**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ప్రస్తుతం బ్యాక్ బిల్లింగ్ గండం వెంటాడుతుంది. ఇటీవల సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ బకాయి పడిన విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదంటూ విద్యుత్ తొలగిస్తుండడం తో నేతన్నల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. బ్యాక్ బిల్లింగ్ తగ్గించాలని కోరుతూ "సెస్"కార్యాలయం చుట్టూ పరుగులు పెడుతున్న పరిస్థితి ఉంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పరిశ్రమ మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుంది అంటూ పలువురు వస్త్ర పరిశ్రమ ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై"జనం సాక్షి"అందిస్తున్న ప్రత్యేక కథనం..

సుమారు 70 ఏళ్ల కాల ప్రవాహంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ చేతి మగ్గాల స్థాయి నుంచి మరమగ్గాలకు పరిణామం చెందిన పరిస్థితి ఒక్క సిరిసిల్లలోనే కనిపిస్తుంది. ఒకప్పుడు వెలుగు వెలిగిన పరిశ్రమ ఇప్పుడు వెలవెల బోతోంది. పరిశ్రమ పరిణామ క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాకూడా నిబ్బరంగా నిలబడింది.

గతంలో సిరిసిల్లలో నెలకొన్న పరిస్థితుల్లో వస్త్ర పరిశ్రమకు చేయూతనందించడం కోసం అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో మరమగ్గాల యూనిట్ల కోసం 50 శాతం సబ్సిడీతో విద్యుత్ అందించడం జరిగేది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మంచి రోజులు వస్తాయని భావించిన నేతన్నలకు ఇప్పుడు ఇబ్బందులు వచ్చి పడుతున్నాయి.. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో "బతుకమ్మ" చీరల ఆర్డర్ పేరుతో నేతన్నలకు ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేసినట్లు కనిపించినా పూర్తిగా వస్త్ర పరిశ్రమ వ్యవస్థని నిర్వీర్యం కావడానికి దోహదం చేశాయంటూ కొందరు నేతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి.

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని మర మగ్గాల యూనిట్ల కోసం "సెస్"విద్యుత్ సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. అప్పటికి దశాబ్దాల కాలం పాటు మరమగ్గాల యూనిట్లకు బిగిస్తున్న విద్యుత్ మీటర్లు నాలుగవ కేటగిరిలో ఉండేవి.

గత ప్రభుత్వం మరమగ్గాల సహకార సంఘాలతో పాటు ఎస్ ఎస్ వై యూనిట్లకు"బతుకమ్మ"చీరల ఆర్డర్ ను అందించింది. ఈ క్రమంలో సంబంధిత అధికారులు ఎస్. ఎస్. వై యూనిట్లను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా చొరవ తీసుకున్న పరిస్థితి. అలా మరమగ్గాల సహకార సంఘాల నుంచి కొంతమంది సభ్యులు , మరమగ్గాల నిర్వాహకులు స్వతంత్రంగా ఎస్ ఎస్ వై యూనిట్లు ఏర్పాటు చేసుకున్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో తమ బతుకులు మారుతాయని ఎంతో నమ్మకంతో ఉన్నారు.

అయితే ఆ నమ్మకం నీరు గారే పరిస్థితి వచ్చింది. ఎస్ ఎస్ వై యూనిట్లకు సంబంధించి గతంలోని విద్యుత్ కనెక్షన్ లను సెస్ అధికారులు. మూడవ కేటగిరి నుంచి నాలుగో కేటగిరికి మార్చడంతో అప్పటినుండి ఆందోళన మొదలైంది. ఒకవైపు వస్త్ర పరిశ్రమకు ఇస్తున్న 50 శాతం సబ్సిడీ సంగతి అలా ఉంటే థర్డ్ కేటగిరి ద్వారా ఒక్కో యూనిట్ విద్యుత్ పై 8 రూపాయల విద్యుత్ చార్జీలు విధిస్తుండడంతో అడ్డగోలుగా బకాయిలు పెరిగిపోయాయిన పరిస్థితి.

మరోవైపు వస్త్ర పరిశ్రమ కూడా సంక్షోభాల బాట పట్టడంతో అంతటా నైరుశ్యం అలుముకుంది. ఉపాధి కోసం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని అన్ని వర్గాలు అప్పుడు అధికారంలో ఉన్న కేటీఆర్ సాక్షాత్తు చేనేత జౌళి శాఖ మంత్రిగా ఉండడంతో పాటు స్థానిక శాసనసభ్యులుగా కొనసాగుతూ ఉండడం తమ కష్టాలు ఎలాగూ తీరుస్తాడు అన్న ధీమాతో ఉన్న నేతన్నలకు నిరాశే మిగిలింది. కేటీఆర్ కనీసం ఎక్కడ తమ సమస్య పట్టించుకోవడానికి సుముఖంగా లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ నేత పారిశ్రామికుడు ఆందోళన వ్యక్తం చేశారు.

అయితే ఇటీవల కాంగ్రెస్ వచ్చాక సిరిసిల్ల నేతన్నల పరిస్థితులను గమనించి బతుకమ్మ చీరల బకాయిలను విడుత వారివారీగా అందించడంతోపాటు. ఉపాధి కోసం నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్ అందించింది. కాస్త ఊపిరి తీసుకుందామనుకున్నా సమయంలో నేతన్నలకు"పేరుకుపోయిన బ్యాక్ బిల్లులు"ఆందోళనకరంగా మారాయి. సుమారు 30 కోట్ల మేర బ్యాక్ బిల్లు బకాయిలు పేరుకుపోవడంతో సెస్ అధికారులు బకాయిలను రాబట్టుకునేందుకు సిద్ధమయ్యారు.

గడిచిన రెండు రోజులుగా బ్యాక్ బిల్లులు చెల్లించాలంటూ నేతన్న లపై అధికారులు ఒత్తిడి పెరిగిన పరిస్థితి. ఈ విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం ఇటు నేతన్నలు లో లోపల ఆందోళన చెందుతున్నారు. అయితే బ్యాక్ బిల్లులు మాఫీ చేయాలని గతంలో మాదిరిగా నాలుగవ కేటగిరీలో విద్యుత్ సబ్సిడీతో ఒక్కో యూనిట్ పై రెండు రూపాయల చార్జీతో విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు పరిశ్రమలోని ప్రముఖులు కోరుతున్నారు.

అయితే ఇక్కడ ఓ విషయం ప్రత్యేకంగా గమనించాలని నేతన్నలు కోరుతున్నారు. విద్యుత్ సబ్సిడీ విషయంలో సిరిసిల్ల ప్రాంతానికి చెందిన ఒకరు కోర్టు మెట్లు ఎక్కడంతో మధ్యవర్తి ప్రమేయం లేకుండా సెస్ లో సభ్యులుగా ఉన్న నేతన్నలు సేస్ పాలకవర్గం నిర్ణయం తీసుకోవాలంటూ కోరుతూ కోర్టు తీర్పు ఇచ్చినట్లు ప్రచారం జరిగింది.

అయితే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సంబంధించి ఎక్కడ విద్యుత్ మీటర్లకు సంబంధించి నిర్ణయం ఎలా తీసుకున్నారన్నది ప్రశ్నార్థకమే. ఎటు వచ్చి ఇప్పుడు ఆ భారం కాస్త నేతన్నలను అతలాకుతలం చేస్తుంది. బ్యాక్ బిల్లింగ్ విషయంలో అనేక ఆరోపణలు వినిపించాయి.

ప్రస్తుతానికి బ్యాక్ బిల్లింగ్ విషయంలో కాస్త వెసులుబాటు కల్పించాలని సుదీర్ఘకాలం కొనసాగిన తీరుగానే "విద్యుత్ ను నాలుగో కేటగిరీలో అందించాలని నేతన్నలు కోరుతున్నారు. అకస్మికంగా విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తుండడంతో ఉపాధి కరువై పలువురు కార్మికులు దిక్కులు చూస్తున్న పరిస్థితి. సమస్య జటిలం కాకముందే పరిష్కారం చూపాలని నేతన్నలు కోరుతున్నారు.

## ప్రభుత్వం సమస్యకు పరిష్కారం చూపాలి

**కోడం రమణ, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు**



బ్యాక్ బిల్లు పేరూతో వేధింపులు ఆపాలి. మరమగ్గాల కారణాలు బంధు ఉండడంవల్ల కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు.తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని పూర్తిగా బ్యాక్ బిల్లు పేరు మీద పశువులను ఆపాలి. సబ్సిడీ లో నేతన్నలకు కరెంటు అందించాలే.

# విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలు సాధ్యం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

**దమ్మన్నపేట, తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్..**



**గంభీరావుపేట జులై 31(జనంసాక్షి)**

విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధ్యం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గంభీరావుపేట, మండలంలోని దమ్మన్నపేట, గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధిస్తామని అన్నారు. పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు జాతీయ స్థాయి పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని అన్నారు.ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల ప్రమోషన్ల కౌన్సిలింగ్‌లో వర్గీకరణ అమలు చేయాలి

## డీఈవో కు మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకుల వినతి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 31 (జనం సాక్షి) :**

ఉపాధ్యాయుల ప్రమోషన్ల కౌన్సిలింగ్ లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు మాదిగ ఉద్యోగుల సమఖ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సిల్మల సురేష్, జాతీయ ఉపాధ్యక్షులు తెడ్డు గంగారం, జిల్లా అధ్యక్షుడు నూతపల్లి మారుతి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణలో ఏ బి సి మూడు గ్రూపులు ప్రకారంగా నియమ నిబంధనలకు అనుకూలంగా రోస్టర్ పాయింట్ ను పాటిస్తూ ఉపాధ్యాయుల ప్రమోషన్లను పారదర్శకంగా చేపట్టాలని కోరారు. ప్రమోషన్లలో వర్గీకరణ అమలు చేయడం వల్ల ఎస్సీలలోని అట్టడుగు సమాజానికి సమన్యాయం జరుగుతుందని తెలియజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల ప్రకారం ప్రమోషన్లు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్రీనివాస్, నాయకులు గద్దల రమేష్, శంకర్, ప్రవీణ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## అంటరానితనాన్ని నిర్మూలిద్దాం

- దేశ ప్రగతికి తోడ్పడదాం



**కథలాపూర్,జూలై 31 (జనంసాక్షి) :** కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో ప్రజలకు ఆర్ ఐ. నాగేష్ అంటరానితనన్ని రూపుమాపే క్రమంలో అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, అలా ఏదైనా ఒక కులం మరొక కులాన్ని అంటరాని వారిగా భావిస్తే, చట్టం ప్రకారం వాళ్లు శిక్షార్హులు అవుతారనికాబట్టి అన్ని కులాల వారు కలిసిమెలిసి జీవిస్తూ గ్రామ అభివృద్ధికి, తోడ్పడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో, వీఆర్ఏ వినోద్, గ్రామ కార్యదర్శి ఎండి గఫూర్, కారోబరు అంబల్ల అశోక్, సిఏలు బత్తిని లావణ్య, చీర లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, కూన శారద లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన పోగుల శంకరయ్య కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. శంకరయ్య నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు గురువారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## తమను తిరిగి విధుల్లోకి తీసుకునేలా చూడాలి

- మీనాక్షి నటరాజన్‌ను కలిసిన గృహనిర్మాణ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు



**మంథని, (జనంసాక్షి) :** తమను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకునేలా చూడాలని కోరుతూ హైదరాబాదులో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్ లో డాక్టర్ లుబనా సర్వత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను గృహనిర్మాణ శాఖలో ఔట్సోర్సింగ్ ప్రాతిపదిగిన పనిచేసిన ఉద్యోగులు గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గత కెసిఆర్ ప్రభుత్వము తమను తొలగించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా హౌసింగ్ మినిస్టర్ శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యేలు లకు తమ ఉద్యోగ సంఘాలు నాయకులు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. మీరైనా చొరవ తీసుకొని తమను తిరిగి విధుల్లోకి తీసుకునేలా చూడాలని వారు వినతిపత్రంలో కోరారు.

## అంటు వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్



**మేడిపల్లి జూలై 31 ( జనంసాక్షి ):** మండలంలోని సబ్ సెంటర్ కట్లకుంట గ్రామంలో వర్షకాలంలో వచ్చే అంటువ్యాధుల, వీస జ్వరాల శోకకుండా, అంటు వ్యాధులు ప్రభాలితే వాటి నివారణ గురించి సవివరంగా ప్రజలకు వివరిస్తూ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

# డ్రాగ్స్ నిర్మూలనాకై విద్యార్థుల భారీ ర్యాలీ

- పాల్గొన్న భూషణరావుపేట జెడ్పిహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయ బృందం




**కథలాపూర్ జూలై 31, (జనంసాక్షి) :** కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో గురువారం రోజున మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూజెడ్పిహెచ్ఎస్, ప్రైమరీ పాఠశాల విద్యార్థులతో, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, నల్ల రాజయ్య, ప్రైమరీ పాఠశాలప్రధానోపాధ్యాయులు, రాజేందర్ ఆధ్వర్యంలో, విద్యార్థులతో గ్రామంలోని ప్రధాన కూడళ్లలో డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, డ్రగ్స్ నిర్మూలన నినాదాలతో, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, గ్రామంలోని ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నల్ల రాజయ్య, రాజేందర్‌లు మాట్లాడుతూ ఇప్పుడున్న ఈ కాలంలో ప్రధానంగా యువత మత్తు పదార్థాలకు బానిసలై, భవిష్యత్తును మర్చిపోయి తమ జీవితాలతో పాటు కుటుంబీకుల జీవితాలను కూడా అంధకారంలోకి నెట్టేస్తున్నారని మరి అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే విద్యార్థి దశ నుండే వారు ఈ చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల కదలికలు గమనిస్తూ, వారిని సక్రమ మార్గంలో నడిపేందుకు, కృషి చేయాలని అలాగే , పిల్లలు యువత ఇట్టి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును ఉజ్వలమయం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, వారితోపాటు ఉపాధ్యాయులు శరత్ దేవయ్య,సుమలత నవీన్, జలంధర్ వసుధవు, నజీని,లాతో పాటు డాక్టర్,సురేందర్ గ్రామ కార్యదర్శి ఎండి.గఫూర్ కారోబార్ అంబల్ల అశోక్ సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పనిచేస్తా

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్



**మంథని, (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పనిచేస్తా..అని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ అన్నారు. తనపై నమ్మకంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, సహకరించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కా సింగ్ రాజ్ ఠాగూర్ కి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని తననివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్లు, జూనియర్లు, పాత, కొత్త అని తేడా లేకుండా అందరిని కలుపుకుపోయి కమాన్ పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తా అని అన్నారు. మండలంలో కాంగ్రెస్ కార్యకర్తకు, నాయకుడికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఏఎంసి డైరెక్టర్ దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్, గుమ్మడి వెంకన్న, నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్, మల్యాల తిరుపతి, సయ్యద్ ఇక్బాల్, అనవేన లక్ష్మీరాజం, కటకం రవి, కటకం నారాయణ, కమ్మగొని మల్లయ్య, కోల నరేందర్, నవునూరి నరసయ్య, వెంగలి తిరుపతి, రంగు శ్రీనివాస్, బోనాల సత్యం, పొన్నం వెంకన్న, మెడగోని విజయ్, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం గౌడ్, ఇనగంటి రామ్మోహన్రావు, బుర్ర శ్రీను, సత్యంతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులను పరామర్శించిన మండల అధ్యక్షులు అన్వర్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గడప కృష్ణమూర్తి కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా వారిని, గుండె సంబం ధిత వ్యాధితో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ ను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆయనను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వెన్నుముక సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న గుండారం తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలను, కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నగునూరి నరసయ్య గౌడ్ కుమారుడు అనిల్ గౌడ్ పెరాలసిస్ తో బాధపడుతుండగా అతన్ని మండల అధ్యక్షులు అన్వర్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అబ్దుల్ రఫిక్, దాసరి గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్, మల్యాల తిరుపతి, అనవేన లక్ష్మీరాజం, వెంగలి తిరుపతి, చాట్ల గట్టయ్య, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం గౌడ్, బంగారు మహే ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరమర్శించిన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి



**సైదాపూర్ జులై 31( జనంసాక్షి) :** ఇటీవల తాటి చెట్టు పై నుంచి పడి చికిత్స పొందుతూ మృతిచెందిన దాసారపు సదానందం గౌడ్ కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు దాసారపు సదానందం గౌడ్ కులవృత్తిలో భాగంగా జూలై 15న తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. పలువురు గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు గురువారం సదానందం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న వారిని ఓదార్చి తామంతా అండగా ఉంటామాంటూ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఎన్ని మారినా.. గీత కార్మిక కుటుంబాల బతుకులు మారడం లేదని అన్నారు. కల్లుగీత కార్మికులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తిలో భాగంగా చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, కొన్ని ప్రమాదాల్లో గీత కార్మికులు తీవ్రంగా గాయపడటంతో పాటు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. తాటి చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి చనిపోవడంతో ఆ కుటుంబాలు ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయి రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాసారపు సదానందం కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పెరుమండ్ల రాజబాబు గౌడ్, గోపగోని నవీన్ గౌడ్ వీరగొని సమ్మే గౌడ్ రమేష్ గౌడ్ రాజు గౌడ్ పాల్గొన్నారు.

# అక్టోబర్ నెల కల్లా 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి కావాలి..

- ◆ జియో థర్మల్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయండి..
- ◆ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు..



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ల పనులు వచ్చే అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయాలని, టెండర్ పనులు ఖరారైన మరో 137 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించి ఏడాదిలోగా పూర్తిచేయాలని, తద్వారా మొత్తం 504 మెగావాట్ల సోలార్ సామర్థ్యం సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం (31-07-2025) సింగరేణి భవన్ లో ఆయన సింగరేణి చేపట్టిన సోలార్ పవర్, ఇతర వ్యాపార విస్తరణ చర్యలపైన లోతుగా సమీక్షించారు. సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, పనులు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని, లేనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏజెన్సీలను, పర్యవేక్షక అధికారులను ఆయన హెచ్చరించారు. సింగరేణి సంస్థ రామగుండంలో చేపట్టనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలపై సానుకూల నివేదిక వచ్చిన నేపథ్యంలో, ప్లాంటు నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల చర్యలు అతివేగంగా పూర్తి చేయాలని కోరారు. ఈ ప్లాంట్ పూర్తయితే రోజుకు 5 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని, తద్వారా సింగరేణి సంస్థకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున జియో థర్మల్ విద్యుత్తుకు మణుగూరు ప్రాంతంలో అవకాశం ఉందని నివేదికలు తెలుపుతున్నాయని, ఓఎన్జీసితో కలిసి ఇక్కడ అతి పెద్ద ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే చర్చలు నడుస్తున్న నేపథ్యంలో, ఉమ్మడిగా ప్లాంట్ ఏర్పాటుకు తక్షణమే సన్నాహాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఓపెన్ కాస్ట్ గనుల డంపులపైన పవన విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు అధ్యయనం త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనితో పాటు ఇతర ఓపెన్ కాస్ట్ గనుల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలపై కూడా అధ్యయనం జరపాలని, నివేదికలు వెంటవెంటనే రూపొందించాలని, దీనికోసం అధికారులు ప్రత్యేక దృష్టితో, అంకితభావంతో పనిచేయాలని మరోసారి తెలియజేశారు. రాజస్థాన్ రాష్ట్రంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ వారితో కలిసి అక్కడ 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే ఒప్పందం కుదిరిన నేపథ్యంలో త్వరలోనే ఒక ఉన్నత స్థాయి అధికారుల బృందం అక్కడికి వెళ్ళనున్నదని తెలిపారు. ఏమైనప్పటికీ పనుల పట్ల అలసత్వం పనికిరాదని, చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జీఎం (సిడిఎన్) ఎస్డీఎం సుభాని, జీఎం (సి.పి.పి.) ఎ.మనోహర్. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరంజీవులు, పవర్ ప్రాజెక్ట్స్ శాఖ అధిపతి విశ్వనాథరాజు ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 17న తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నికలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 31 (జనంసాక్షి):** వచ్చే నెల 17న తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నికలు నిర్వహించబడునని సంఘం బాధ్యులు తెలిపారు. వారు మాట్లాడుతూ... ప్రభుత్వాదేశాల ప్రకారం ఎన్నికలు కరీంనగర్‌లోని స్థానిక సంఘ భవనంలో జరుపబడునని ఎన్నికల అధికారిగా కేంద్ర సంఘం అధ్యక్షుడు, ఎన్నికల అధికారి ఎండీ.జహంగీర్ అలీ, ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర సంఘం గౌరవ అధ్యక్షుడు ఎండీ. సలీంలు వ్యవహరిస్తారని తెలి పారు. నామినేషన్ల స్వీకరణ 2025 ఆగస్టు 10 న ఉదయం 10 నుంచి 11 గంటల వరకు. పరిశీలన 11 గం?ల నుంచి 12వరకు. ఉపసంహరణ మధ్నాహ్నం 12 గం?ల నుంచి మధ్యాహ్నం 2గం.ల వరకు, గుర్తులు కేటాయింపు 3 నుంచి 4 గం.ల వరకు ఉంటుందని తెలిపారు. 17న ఓట్ల లెక్కింపు జరుగుతుందని ప్రకటించారు.



## సింగరేణిలో ఎస్సీ వర్గీకరణ ప్రమోషన్ అమలు చేయాలని మంత్రికి వినతి

**యైటింక్లయిన్ కాలనీ జూలై 31 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఉద్యోగలల్లో ఎస్సీ వర్గీకరణ ప్రమోషన్ అమలు చేసినందున, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో ఎస్సీ వర్గీకరణ ప్రమోషన్‌లో అమలు చేయాలనీ సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు సోప్పదండీ దుర్గ ప్రసాద్,బొంకురి మోహన్,రత్నంలు రాష్ట్ర మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మంద కృష్ణ మాదిగ 30సంవత్సరాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ చేయడం సంతోషమన్నారు. మొన్న జరిగిన ఎంసెట్ ఇంజనీరింగ్ సీట్స్ విద్య రంగంలో వర్గీకరణ ఫలాలు అందడం విద్యలో అభివృద్ధి దిశలో ముందుకు పోవడం, తెలంగాణ ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విదంగా సింగరేణిలో ఉద్యోగుల్లో ప్రమోషన్ కూడా ఎస్సీ వర్గీకరణ ఫలాలు అమలు చేయాలనీ కోరారు. వెంటనే మంత్రి స్పందించి అతి త్వరలో ముఖ్య మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం జివో ద్వారా అమలు చేయిస్తానని మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ అధ్యాపకుల కోసం దరఖాస్తులు



**ఎల్లారెడ్డిపేట,జూలై 31,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ అధ్యాపకుల ఖాళీలు ఉన్నాయని, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వీర ప్రభాకర్ అన్నారు. డిగ్రీ కళాశాలలో తాత్కాలికంగా ఏర్పడిన అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేయుటకై తగిన అర్హతలు ఉన్నవారికి అవకాశం ఉంటుందన్నారు. పీజిలో 55 శాతం, పిహెచ్‌డి, సెట్, తెలుగు, చరిత్ర, కామర్స్, లైబ్రెరియన్ సబ్జెక్టులలో ఇంగ్లీష్ మీడియం బోధించుటకు అతిథి అధ్యాపక పోస్టులకై దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 4న ఉదయం 10 గంటలకు తగు ద్రువ పత్రాలతో జరిగే ఇంటర్వ్యూ, డెమోకు హాజరుకావాలని, మెరిట్ ప్రాతిపదికన ఎంపిక జరగుతుందని తెలిపారు. ఇతర వివరములకై కళాశాల ప్రిన్సిపాల్ సెల్ నెం.7680051752కు సంప్రదించాలని కోరారు.

## తండాలలో గుండుంబా స్థావరాలపై దాడులు నలుగురు అరెస్ట్



**ఎల్లారెడ్డిపేట, జూలై 31,(జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని కిష్టు నాయక్ తండా, అల్మాస్‌పూర్ తండా, బుగ్గ రాజేశ్వర తండాలలో గురువారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకం ద్వంసం చేసి, 20 కిలోల బెల్లం, 10 కిలోల పటిక, 20 లీటర్ల గుడుంబా స్వాధీనపరుచుకోవడం జరిగిందని ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. అందులో భాగంగా 3 కేసులు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేశామని సిఐ తెలిపారు. గ్రామాలలో నాటుసారా, సారా తయారికి సంబంధించిన ముడి సరుకులు ఎవరైనా కలిగి ఉన్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని సిఐ శ్రీనివాస్ అన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ డిటిఎఫ్ ఎస్ఐ శైలజ, సిబ్బంది రాజు, కిషోర్, మల్లేష్ వర్మ, హమీద్, సుమన్, రాకేష్‌లు పాల్గొన్నారు.




## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

### ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి రాజశేఖర్

యైటింక్లయిన్ కాలనీ జూలై 31 (జనంసాక్షి) : విరమణనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి రాజశేఖర్ అన్నారు. ఓసీపీ-1 ప్రాజెక్టులో ఈపీ ఆపరేటర్, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీగా పని చేసిన గూనిగంటి వెంకటస్వామిని ప్రాజెక్టు అధికారి, సంఘ నాయకులు కలిసి ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....ఉద్యోగ విరమణ అనేది సహజమని, ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదన్నారు. విరమణ ఆనంతరం శేష జీవితాన్ని ఆనందమయంతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్, నాయకులు గడ్డం తిరుపతియాదవ్, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, రేండ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సహజం: ఆర్జీ-2 జీఎం బీ. వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ జూలై 31 (జనంసాక్షి) :** ఉద్యోగ విరమణ అనేది సహజమని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని సెక్యూరిటీ విభాగంలో జమేదార్‌గా విధులు నిర్వహించిన జె.సంపత్ విజయ్ కుమార్ గురువారం ఉద్యోగ విరమణ పొందుతున్న సంధర్భంగా జిఎం కార్యాలయం నందు వీడ్కోలు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిధిగా హాజరై ఉద్యోగ విరమణ పొందిన జె.సంపత్ విజయ్ కుమార్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేసి మాట్లాడారు. సింగరేణిలో వివిధ హొదాలలో 38 సం.రాల 4నెలలు విధులు నిర్వహించి సెక్యూరిటి విభాగంలో జమేదార్‌గా అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప విషయమన్నారు. వారి ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డీజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు, డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే.సునీతా, పర్చేస్ ఎస్ఈ పండరీనాథ్, సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎంలు నలివెల్లి వేణుగోపాల్, నందికొండ వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి సధన్, ప్రోగ్రామర్ అశ్వనీ, వివిధ సంఘాల నాయకులు, జీఎం ఆఫీస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

- ఓదెల ఆలయానికి కొత్త పాలకవర్గాన్ని నియమించిన ప్రభుత్వం
- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు



**ఎలిగేడు,జూలై 31(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఓదెల మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి తాజాగా కొత్త పాలకవర్గాన్ని నియమించింది. పాలకవర్గ సభ్యులను ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ను నూతన పాలకవర్గ సభ్యులు జంగం కొమురయ్య, కోదాటి మనోహర్రావు, జీలుక రవీందర్, కట్కూరి సమ్మిరెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, నాగపురి రవి గౌడ్,చీకట్ల మొండయ్య, తీర్థాల రాజారం, వీరవేని రవి, ఉప్పుల శ్రావణ్ కుమార్, గంటా రమేష్, సామల యమున లను ఘనంగా సన్మానించిన తదుపరి పాలకవర్గం సభ్యులను అభినందిస్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాకు ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లన్న ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పాలకవర్గ సభ్యులు సేవా భవంతో పనిచేస్తూ ఆధ్యాత్మికతను పెంపొందిం చేందుకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులతో పాటు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు, కార్యకర్తలు, జిల్లా పద్మశాలి సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



బొంగో ని శంకరయ్య గౌడ్ను ఘనంగా సన్మానించిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్

**సుల్తానాబాద్,జూలై 31(జనంసాక్షి) :** కనుకుల సింగిల్ విండో సీఈవో బొంగోని శంకరయ్య గౌడ్ పదవి విరమణ కార్యక్రమం మండలంలోని కనుకుల గోపికృష్ణ ఫంక్షన్ హాల్ లో ఉంగరంగ వైభవంగా నిర్వహించగా, తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, బొంగోని శంకరయ్య గౌడ్ ను బోకియో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ శంకరయ్య గౌడ్ గత 31 సంవత్సరాలుగా కనుకుల సింగిల్ విండో కార్యాలయంలో మచ్చలేని అధికారిగా పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. శంకరయ్య గౌడ్ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన వెంట సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, తొగర్రాయి మాజీ సర్పంచ్ కర్క తిరుమల శంకర్ రెడ్డి, సుద్దాల సింగిల్ విండోసీఈవో సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# బొంగోని శంకరయ్య గౌడ్ బోలా శంకరుడు

- నిక్కచ్చిగా వ్యవహరించే మనస్తత్వం కలవాడు
- వృత్తిలో హుందా తనం పనిలో నిజాయితీ
- ఘనంగా శంకరయ్య గౌడ్ పదవి విరమణ మహెూత్సవ కార్యక్రమం
- సహకార సంఘాలఉద్యోగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్



**సుల్తానాబాద్,జూలై 31(జనంసాక్షి) :** గత 31 సంవత్సరాలుగా సహకార సంఘంలో సుదీర్ఘంగా పనిచేసిన బొం గోని శంకరయ్య గౌడ్ బోలా శంకరుడని, పనిలో నిక్కచ్చిగా వ్యవహరించే మనస్తత్వంతో పాటు వృత్తిలో హుందాతనంగా నిజాయితీగా పనిచేసే వ్యక్తిత్వం కలవాడని సహకార సంఘాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎల్ రూప్సింగ్ అన్నారు. గురువారం కనుకుల సింగిల్ విండో కార్యాలయంలో సీఈవోగా విధులు నిర్వహిస్తున్న బొంగోని శంకరయ్య గౌడ్ పదవి విరమణ కార్యక్రమం స్థానిక గోపికృష్ణ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించగా హాజరైన ఎల్ రూప్సింగ్ మాట్లాడుతూ, బొంగోని శంకరయ్య గౌడ్ సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షునిగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా, కనుకుల సింగిల్ విండో సీఈవోగా సంఘ పరిధిలోని రైతులందరికీ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సమస్యలు పరిష్కారం చేశారని కొనియాడారు. తాను చేసే పనిలో నిబద్ధత నిజాయితీ కనిపించేదని గుర్తు చేశారు. బొంగోని శంకరయ్య గౌడ్ సేవల్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ ను పలువురు సీఈవోలు ప్రజాప్రతినిధులు రైతులు అధికారులు శ్రేయోభిలాషులు శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు. కనుకులసింగిల్ విండో చైర్మన్ కోట వీణ రాజమల్లారెడ్డి మాట్లాడుతూ సీఈవోగా బొంగోని శంకరయ్య గౌడ్ విదినిర్వహణలో రైతులకు అందుబాటులో ఉండి వారికి రుణాలు ఇవ్వడంలో ఫర్టిలైజర్ అందజేయడంలో సంఘాన్ని బలోపేతం దిశగా శంకరయ్య గౌడ్ పనిచేశారని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధిలో గోదాం నిర్మాణానికి మినరల్ వాటర్ రైతులకు అందజేయడమే కాకుండా సహకార సంఘాన్ని లాభాల బాటలో నడిపించుటకు శంకరయ్య గౌడ్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. శంకరయ్య గౌడ్ సీఈవోగా అందరికీ ఆదర్శంగా నిలిచారని, కొనుగోలు కేంద్రాలను నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి నష్టాలు రాకుండా చర్యలు చేపట్టాడని కోటవీణ రాజమల్లారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మేనేజర్ శశిధర్ రావు, సేల్ ఆఫీసర్ వంశీకృష్ణ, ఫ్యాక్స్ యూనియన్ అధ్యక్షులు కే శెట్టి విక్రమ్,మీసా అర్జున్ రావు, చింతల లింగారెడ్డి, చింతల ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గుండా మురళి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, బుచ్చారావు, కర్క శంకర్ రెడ్డి, ఉప్పు సంపత్, మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్, సుల్తానాబాద్ సహకార సంఘ సీఈవో బూరుగు సంతోష్, సుద్దాల సహకార సంఘ సీఈవో సతీష్, చిన్నకల్వల సహకార సంఘ సీఈవో రమేష్, కనుక సహకార సంఘ సీఈవో నబీయోద్దీన్, బొంగోని దేవేందర్ గౌడ్, మదన్మోహన్, ప్రసాద్, రవీందర్ రెడ్డి తోపాటు సంఘ పరిధిలోని రైతులు వివిధ సహకార సంఘాల సిబ్బందితోపాటు బొంగోని శంకరయ్య గౌడ్ కుటుంబ సభ్యులు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న ఇరు వర్గాలపై కేసు నమోదు

- పోలీస్ అధికారులపై విచక్షణారహితంగా ప్రవర్తిస్తే కేసులు

- ఎస్సై శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్,జూలై 31(జనంసాక్షి) :** శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ, పోలీస్ అధికారులపై విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్న, ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు సుల్తానాబాద్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన ఏరుకొండ సరోజన, భర్త తిరుపతి, కరీంనగర్ జిల్లా చర్లబూత్కురుకు చెందిన బుర్ర రేణుక భర్త రాములు, అల్లిపూర్ కు చెందిన బండ రాణి భర్త భూమయ్య, రేగడి మద్దికుంట కు చెందిన ముంజాల అశోక్, అల్లిపూర్ కు చెందిన ఏరుకొండ వినోద్, మరో వర్గం అల్లిపూర్ కు చెందిన ముంజాల సతీష్, ముంజల శ్యామల భర్త సతీష్ గ్రామంలో భూ వివాదంలో ఇరువర్గాలు ప్రజలు సంచరిస్తున్న స్థలంలో గొడవ పడుతూ బూతులు తిట్టు కుంటుండ గా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న బ్లూ కోర్టు సిబ్బంది ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ దుర్గా దాస్, కానిస్టేబుళ్లు మునీందర్, సదానందం లతో కలిసి గొడవ జరుగుతున్న స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను సముదయించినప్పటికి వినకుండా తిరిగి బూతులు తిట్టుకుంటూ ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ దుర్గా దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలపై కేసు నమోదు కాగా, ఇట్టి కేసు విచారణలో భాగంగా నోటీసులు అందించేందుకు పోలీస్ స్టేషన్ కు పిలిపించి నోటీసులు అందించిన అనంతరం ఇరు వర్గాలను సీఐ సుబ్బారెడ్డి ఏ ఎస్ ఐ పి వి కరుణాకర్ కానిస్టేబుల్ తో కలిసి కౌన్సిలింగ్ నిర్వహిస్తుండగా ఎరుకొండ వినోద్ ఆవేశానికి లోనై పోలీస్ స్టేషన్ లోనే పోలీస్ లపై దురుసుగా మాట్లాడుతూ బూతు మాటలు తిడుతుండగా ఏఎస్ఐ కరుణాకర్ వినోద్ ను వరించే ప్రయత్నం చేయగా, ఎరుకొండ వినోద్ ఏఎస్ఐ పి వి కరుణాకర్ ను బూతులు తిడుతూ నెట్టివేసి విధులకు ఆటంకం కలిగించడంతో కరుణాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రావణ్ కుమార్ కేసు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఆగస్టు 5న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు పర్యటనను విజయవంతం చేయండి

## బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి పిలుపు



**సుల్తానాబాద్,జూలై 31(జనంసాక్షి) :** ఆగస్టు 5న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎం రామచంద్రరావు పెద్దపల్లి ఎంపీ గార్డెన్లో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరవుతున్నారని జిల్లాలోని బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 5న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ కు చేరుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేసిన అనంతరం ర్యాలీగా పెద్దపల్లికి బయలుదేరుతారని సుల్తానాబాద్ లో ఘన స్వాగతం పలకాలని కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు పార్టీ శ్రేణులకు మహిళా నాయకురాళ్లకు కర్రె సంజీవరెడ్డిసూచించారు. రాష్ట్ర అధ్యక్షునిగా నియామకమై మొట్ట మొదటిసారిగా పెద్దపల్లి జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు కనీ విని ఎరుగని రీతిలో కార్య కర్తల స్వాగతం పలకాలన్నారు.